# మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత



- బల్దియా డివిజన్లను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దాం..
- భారతి నగర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 65 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం

**రామచంద్రపురం(సిరి న్యూస్ 10):** ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ భారతి నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి. మ్యాక్ సొసైటీ కాలనీలలో ఒక కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాళ్లను భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా ప్రణాళికల రూపొందిస్తూ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మ్యాక్ సొసైటీ కాలనీలో బీటీ రోడ్డు రెన్యూవల్ కు సంబంధించి నిధులు మంజూరయ్యాయని.. డబుల్ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మ్యాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో సొంత నిధులతో బోరుతో పాటు బోరు వేయించడం జరిగిందని.. త్వరలోనే మోటారు బిగిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, డి ఈ వెంకటరమణ. సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్

# సింధు ఆదర్శ్ రెడ్డికి ఘన సన్మానం



**రామచంద్రపురం(సిరి న్యూస్ 10):** భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డిని ఘన సన్మానించారు. 10 ఏళ్ల విజయవంతమైన సేవలకు ఆమెను అభినందించారు. మంగళవారం భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, వివిధ సొసైటీ డైరెక్టర్లు, మహిళా విభాగం బీఆర్ఎస్ నాయకులు, మహిళా సొసైటీ సభ్యులు కలిసి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. సింధు ఆదర్శ్ రెడ్డి వరుసగా రెండు పర్యాయాలు కార్పొరేటర్గా ఎన్నికై, 10 సంవత్సరాలు ప్రజాసేవలో విజయవంతంగా కొనసాగిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ వయసులోనే రాజకీయ రంగంలో అడుగుపెట్టిన సింధు ఆదర్శ్ రెడ్డి మొదటి నుంచే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అలాగే, ఆమె రాజకీయ ప్రయాణానికి, ఈ స్థాయిలో ప్రజల్లో స్థానం సంపాదించుకోవడానికి ప్రధాన బలం ఆమె భర్త - పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. ఆయన సహకారం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతోనే సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్లో ప్రజలకు మరింత చేరువగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లగలిగారని తెలిపారు. సింధు ఆదర్శ్ రెడ్డి జిహెచ్ఎంసీ నిధులతో పాటు వ్యక్తిగత నిధులను కూడా వినియోగించి డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం, కమ్యూనిటీ హాల్ పనులు, కాలనీల సౌకర్యాల మెరుగుదల వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయించారని అన్నారు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ "ప్రజా సేవే లక్ష్యం" అనే విధంగా నిరంతరం పని చేస్తున్నారని కొనియాడారు.ఇలాంటి ప్రజాప్రతినిధులు ఉండటం డివిజన్కు గర్వకారణమని, రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి దిశగా ఆమె నాయకత్వం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మహిళా విభాగం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఓటరు దేవుడా..

# నా భవిష్యత్తు నీ చేతిలో

- ఓటెయ్యడానికి సిద్ధమైన ఓటర్లు
- అభ్యర్థులలో మొదలైన టెన్షన్
- హోరా హోరీగా సాగిన ప్రచారం
- ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ
- తగ్గింది లేదంటున్న ప్రతిపక్ష పార్టీ
- గట్టి పోటీ ఇస్తామన్న స్వతంత్రులు

**గుమ్మడిదల రూరల్ ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే సమయం ఆసన్నమైంది.ఓటు హక్కు వినియోగించుకునే ఓటరు దేవుని చేతిలో ఉంది అభ్యర్థి భవిష్యత్తు. ఓటరు దేవుడు ఎవరిని ప్రసన్నం చేసి గెలిపిస్తాడో అన్న భయం అభ్యర్థుల్లో మొదలైంది. గత వారం రోజుల క్రితం నామినేషన్ వేసిన రోజు నుండి నేటి వరకు ప్రధాన పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ తమకు ఓటు హక్కును వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే సమయం ఆసన్నమైనందున ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నాలు చేసినా డబ్బు మద్యం పంపిణీ చేసిన ఓటు హక్కు వినియోగించుకునే వ్యక్తి ఓటు హక్కు ఎవరికి వేసి గెలిపిస్తారన్నది అభ్యర్థులలో మొదలైన టెన్షన్.

**చివరి ప్రయత్నం గా మంగళవారం రాత్రి**

చివరి ప్రయత్నంగా మంగళవారం రాత్రి అభ్యర్థులు వారి వారికి నచ్చిన తరహాలో సైలెంట్ గా ప్రచారం నిర్వహించి అభ్యర్థులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. కానీ ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ ఆలోచించి ఎవరికి వేస్తారో అన్నది తెలియదు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య హామీ తూమి తలపడుతున్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థులు కూడా కొన్ని వార్డులలో గట్టి పోటీ ఇవ్వనున్నారు.



## ఎల్లమ్మ ఆలయానికి

# సింగల్ ఫేస్ బుడ్డి ఏర్పాటు

**నిజాంపేట ఫిబ్రవరి 10 సిరి న్యూస్** నిజాంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కరెంటు సమస్య ఉందని గౌడ సంఘ సభ్యులు విద్యుత్ ఏఈ గణేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఎల్లమ్మ ఆలయానికి 10 కేవి సింగల్ ఫేస్ బుడ్డిని కేటాయించారు.ఈ మేరకు మంగళవారం సింగల్ ఫేస్ బుడ్డికి కరెంట్ సప్లై ను విద్యుత్ సౌకర్యం ప్రారంభించారు.ఆలయానికి నిరంతరం కరెంట్ సరఫరా ఉండేందుకు కృషి చేసిన విద్యుత్ ఏఈ గణేష్,కు గౌడ సంఘ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్,నవీన్ గౌడ్,ప్రణయ్ గౌడ్, ఉన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు సరఫరా

**మనోహరాబాద్, ఫిబ్రవరి 10. సిరి న్యూస్** రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పరికరాలైన రోటవటర్, కల్టివేటర్స్, స్ప్రేయర్, బ్రష్ కట్టర్ ఇటువంటి పరికరాలను సబ్సిడీపై అందజేస్తామని ఏవో తెలిపారు. అవసరం ఉన్నవారు తమ కార్యాలయంలో పూర్తి వివరాలు తెలుసుకోవాలని రైతులను కోరారు..